సంపుటి :02 సంచిక :2012 పేజీలు :05 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

శనివారం 18, అక్టోబర్ 2025



## కక్షిదారులకు మెరుగైన న్యాయ సేవలు

**జనగామలో పదెకరాల్లో కోర్టు సముదాయం**

హైకోర్టు న్యాయమూర్తి విజయసేన్‌రెడ్డి

04



# చివరి రోజు హోరాహోరీ

**మద్యం దుకాణాలకు ముగిసిన దరఖాస్తుల ప్రక్రియ**

మద్యం షాపులు దక్కించుకునేందుకు శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఆశావహులు కేంద్రాలకు పోటెత్తారు. దరఖాస్తు దాఖలుకు ఇదే చివరి రోజు కావడంతో కేంద్రాల వద్ద కోలాహలం నెలకొన్నది. దాఖలు చేసేందుకు వచ్చిన వారితో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని ఆరు జిల్లా కేంద్రాల్లో సందడి నెలకొన్నది. సాయంత్రం 5 గంటలకు దరఖాస్తు దాఖలుకు సమయం ముగియగా, ఆ లోపల కేంద్రాల్లో ఉన్నవారికి అధికారులు అవకాశం కల్పించారు. అర్ధరాత్రి వరకు దరఖాస్తుల సమర్పణ ప్రక్రియ కొనసాగనున్నది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,620 మద్యం షాపులు ఉండగా గత నెల 26 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కాగా, శుక్రవారం ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 25 వేల దరఖాస్తులు అబ్కారీశాఖకు అందాయి. మొత్తంగా ఇప్పటివరకు 50 వేల దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. చివరిరోజు ఒక్కరోజే 50 వేల వరకు దరఖాస్తులు వస్తాయని అబ్కారీ శాఖ అంచనా వేస్తున్నది. కానీ, అంతమేర దరఖాస్తులు రాకపోవచ్చని, 30 వేల వరకు మాత్రమే దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందనే చర్చ నడుస్తున్నది. ఈనెల 23న ఆయా జిల్లాల కలెక్టర్ల సమక్షంలో మద్యం షాపులకు డ్రా ప్రక్రియ జరుగనున్నది. - అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

- కేంద్రాల వద్ద ఆశావహుల కోలాహలం
- సాయంత్రం 5 గంటలలోపు కేంద్రాల్లో ఉన్నవారికి అవకాశం
- అర్ధరాత్రి వరకు కొనసాగనున్న ప్రక్రియ
- నిన్నటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 50 వేల దరఖాస్తులు
- ప్రభుత్వ ఖజానాకు రూ.1,500 కోట్ల ఆదాయం
- చివరిరోజు మరో 50 వేల దరఖాస్తుల అంచనా
- నెరవేరితే మొత్తం రూ.3 వేల కోట్ల ఆదాయం

04



## బీసీ కోటా అమలుకు కట్టుబడి ఉన్నాం

- కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు
- బీసీ జేఏసీ బంద్‌కు సంపూర్ణ మద్దతు
- హనుమకొండలో డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని ర్యాలీ
- వరంగల్‌లో ఎమ్మెల్సీ సారయ్య, వర్ధన్నపేటలో ఎమ్మెల్యే నాగరాజు ప్రదర్శన
- భారీగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు

04

## ఫర్ డే 5 లక్షలు

- ఇసుకక్వారీల్లో అవినీతి బాగోతం
- లోడింగ్ ఛార్జీల పేరుతో అక్రమ వసూళ్లు
- ఒక్కో లారీకి రూ. 3500 గుంజుతున్న కాంట్రాక్టర్లు
- వసూళ్లలో అందరికి సమాన భాగస్వామ్యం
- ఓవర్ లోడ్, నంబర్ ప్లేట్ లేని లారీల పట్టివేత
- పత్తా లేని టీజీఎండీసీ అధికారులు

04



గోదావరి సాక్షిగా ఇసుక క్వారీల్లో అక్రమ వసూళ్ల బాగోతం రాజ్యమేలుతున్నది. ప్రభుత్వ నిబంధనలు బేఖాతారు చేస్తూ ఇసుకాసురులు ఇష్టారాజ్యంగా చలాయిస్తున్నారు. ఓవైపు రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నామని చెబుతున్నా క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యం మూలానా అది ఆచరణకు నోచుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో ఇదే అంది వచ్చిన అవకాశంగా భావించుకున్న ఇసుక కాంట్రాక్టర్లు ఇసుకలో అందినకాడికి దోచేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల పరిధిలో నడుస్తున్న పూసుకుపల్లి, బెగ్లూర్, మహాదేవపూర్ ఇసుక క్వారీల్లో అక్రమ వసూళ్ల పర్వం యథేచ్ఛగా సాగుతున్నట్లుగా సమాచారం. ఆయా ఇసుక క్వారీల్లో లోడింగ్ ఛార్జీల తో పాటు అదనపు బకెట్ల దందాకు కాంట్రాక్టర్లు తెరలేపి అక్రమంగా వసూళ్లు చేస్తున్నట్లుగా విశ్వసనీయ వర్గాల సమాచారం.

– అక్షరదర్బార్, కాటారం

# ద్వంద వైఖరి విడనాడాలి

- **బీసీ బంద్ కు బీజేపీ మద్దతు సిగ్గుచేటు**
- **వామపక్షాల ఆధ్వర్యంలో రాష్ట్ర బంద్ జయప్రదం**

అక్షరదర్బార్, వరంగల్: నలభై రెండు శాతం బీసీ రిజర్వేషన్లపై అగ్రవర్ణ ఆధిపత్య పాలక పార్టీల వైఖరిని నిరసిస్తూ రాజ్యాంగంలోని షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాలని కోరుతూ శనివారం చేపట్టిన రాష్ట్ర బంద్ లో భాగంగా వరంగల్ లో ఎంసీపీఐ (యు), సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్, సీపీఐ ఎంఎల్ లిబరేషన్, న్యూడెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ గ్రేటర్ కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షతన జరిగిన ఆందోళనలో ఆయా పార్టీల జిల్లా కార్యదర్శులు పెద్దారపు రమేష్, కొత్తపెల్లి రవి, ఎలకంటి రాజేందర్, అక్కనపెల్లి యాదగిరి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న కేంద్రంలోని బీజేపీ బీసీల బంద్ కు మద్దతు తెలపడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీలు ఉన్నప్పటికీ కేవలం 42 శాతం మాత్రమే రిజర్వేషన్లు ఇవ్వటానికి కాంగ్రెస్ రాష్ట్ర




ప్రభుత్వం అసెంబ్లీలో ఆర్డినెన్స్, జీవో నెంబర్ 9లు తీసుకువచ్చి చట్ట పరిధిలో అమలు చేయకుండా రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నదని, ఇలాంటి పరిస్థితుల్లో బీసీ ప్రజలు పాలక పార్టీల ద్వంద విధానాలను గమనించి ఎండగట్టాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ల కోసం జరిగిన బంద్ ను జయప్రదం చేసిన అన్ని వర్గాల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బీసీలపై వివక్షతను విడనాడి తక్షణమే పార్లమెంటులో చట్టం చేసి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి చిత్తశుద్ధిని ప్రదర్శించాలని డిమాండ్ చేశారు. అగ్రవర్ణ అగ్రకుల ఆధిపత్య పార్టీలకు, పాలకులకు తగిన బుద్ధి చెప్పే విధంగా బీసీ ఓటర్లు, ప్రజలు చైతన్యవంతం కావాలని, మేము ఎంతో మాకు అంత వాటా కావాలని నినదిస్తూ పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యు) జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర కార్యదర్శి మాలోత్ సాగర్, నగర నాయకులు సుంచు జగదీశ్వర్, ముక్కెర రామస్వామి, న్యూ డెమోక్రసీ నాయకులు గంగుల దయాకర్, బండి కోటేశ్వర్, జన్నారం రాజేందర్, మాస్ లైన్ జిల్లా నాయకులు చిర్ర సూరి, మైదంపాని, లిబరేషన్ నాయకులు రవి రాకుల ప్రసంగి, జన్ను ప్రవీణ్, అప్పల శంకరాచారి, ప్రజా సంఘాల నాయకులు ఐతం నాగేష్, ఎగ్గని మల్లికార్జున్, మహమ్మద్ మహబూబ్ పాషా, అప్పనపురి నర్సయ్య, మాలి ప్రభాకర్, నలివెల రవి, దామెర రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కక్షిదారులకు మెరుగైన న్యాయ సేవలు

**జనగామలో పదెకరాల్లో కోర్టు సముదాయం**

**హైకోర్టు న్యాయమూర్తి విజయసేన్‌రెడ్డి**

అక్షరదర్బార్, జనగామ: కోర్టులకు వచ్చే కక్షిదారులకు మెరుగైన న్యాయ సేవలు అందిందించేందుకు న్యాయవ్యవస్థ పనిచేస్తున్నదని, అందుకు న్యాయమూర్తులతో పాటు న్యాయవాదులు కూడా అంకితభావంతో పనిచేస్తున్నారని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయసేన్ రెడ్డి పేర్కొన్నారు. జనగామ పట్టణ శివారు చంపక్ హిల్స్‌లో 10 ఎకరాల్లో జనగామ జిల్లా నూతన కోర్టు భవన నిర్మాణ సముదాయాలకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కేంద్రాల్లో కొత్తగా నిర్మించే భవనాల్లో అన్ని సౌకర్యాలు ఉంటాయని తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టామన్నారు. కక్షిదారుల కేసులు పెండింగ్ లేకుండా పరిష్కరించాడానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు సుద్దాల చలపతిరావు, మధుసూదన్ రావు, రాజేశ్వరరావు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ, సీనియర్ సివిల్ జడ్జిలు, తదితరులు పాల్గొన్నారు.



# సర్వేలో భాగస్వాములు కావాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

అక్షర దర్బార్, ములుగు: తెలంగాణ రాష్ట్రాన్ని రానున్న రోజుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్ - 2047 అంశాలతో డాక్యుమెంటును రూపొందిస్తున్నదని, ఈ సర్వేలో ఉద్యోగులు, అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్క పౌరుడు పాల్గొనేలా సిటిజన్ సర్వే చేపట్టారని అన్నారు. అక్టోబర్ 10న ప్రారంభమైన ఈ సర్వేలో ఇప్పటికే ప్రజలు, ప్రవాస భారతీయులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సర్వేలో ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14న సర్క్యులర్ జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. ఈనెల 25 వరకు కొనసాగే విజన్-2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడంతో పాటు ఈ సర్వే లింక్ ను, QR కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించాలని, ఈ సర్వే గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ విజన్ - 2047 డాక్యుమెంటరీని రూపొందించడంలో ప్రతి రాష్ట్ర పౌరుడు భాగస్వామ్యమై సిటిజన్ సర్వేలో పాల్గొని తమ ఆలోచనలను పంచుకోవాలని తెలిపారు. ఈ సర్వేలో పాల్గొనేందుకు http//www.telangana.gov. in/telanganarising/ అనే లింక్ ద్వారా పాల్గొనాలని సూచించారు.

# చివరి రోజు హోరాహోరీ



**మద్యం దుకాణాలకు ముగిసిన దరఖాస్తుల ప్రక్రియ**

- కేంద్రాల వద్ద ఆశావహుల కోలాహలం
- సాయంత్రం 5 గంటలలోపు కేంద్రాల్లో ఉన్నవారికి అవకాశం
- అర్ధరాత్రి వరకు కొనసాగనున్న ప్రక్రియ
- నిన్నటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 50 వేల దరఖాస్తులు
- ప్రభుత్వ ఖజానాకు రూ.1,500 కోట్ల ఆదాయం
- చివరిరోజు మరో 50 వేల దరఖాస్తుల అంచనా
- నెరవేరితే మొత్తం రూ.3 వేల కోట్ల ఆదాయం

అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి: మద్యం షాపులు దక్కించుకునేందుకు శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఆశావహులు కేంద్రాలకు పోటెత్తారు. దరఖాస్తు దాఖలుకు ఇదే చివరి రోజు కావడంతో కేంద్రాల వద్ద కోలాహలం నెలకొన్నది. దాఖలు చేసేందుకు వచ్చిన వారితో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని ఆరు జిల్లా కేంద్రాల్లో సందడి నెలకొన్నది. సాయంత్రం 5 గంటలకు దరఖాస్తు దాఖలుకు సమయం ముగియగా, ఆ లోపల కేంద్రాల్లో ఉన్నవారికి అధికారులు అవకాశం కల్పించారు. అర్ధరాత్రి వరకు దరఖాస్తుల సమర్పణ ప్రక్రియ కొనసాగనున్నది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,620 మద్యం షాపులు ఉండగా గత నెల 26 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కాగా, శుక్రవారం ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 25 వేల దరఖాస్తులు అబ్కారీశాఖకు అందాయి. మొత్తంగా ఇప్పటివరకు 50 వేల దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. చివరిరోజు ఒక్కరోజే 50 వేల వరకు దరఖాస్తులు వస్తాయని అబ్కారీ శాఖ అంచనా వేస్తున్నది. కానీ, అంతమేర దరఖాస్తులు రాకపోవచ్చని, 30 వేల వరకు మాత్రమే దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందనే చర్చ నడుస్తున్నది. ఈనెల 23న ఆయా జిల్లాల కలెక్టర్ల సమక్షంలో మద్యం షాపులకు డ్రా ప్రక్రియ జరుగనున్నది.

**- చివరి రోజు భారీగా అంచనా..**

రెండేళ్ల క్రితం మద్యం టెండర్లకు దరఖాస్తు ఫీజు (నాట్ రీ ఫండబుల్) రూ.2 లక్షలు ఉండగా, ఆ ఫీజు ఈసారి రూ.3 లక్షలకు పెరిగింది. ఈసారి దరఖాస్తుల ద్వారా రూ.3 వేల కోట్ల ఆదాయం ఆర్జించాలని ఆబ్కారీ లక్ష్యాన్ని నిర్దేశించుకోగా, ఇప్పటివరకు 50 వేల దరఖాస్తులు ద్వారా రాష్ట్ర ఖజానాకు కేవలం రూ.1,500 కోట్ల మేర ఆదాయం వచ్చింది. చివరిరోజు మరో 50 వేల దరఖాస్తులు వస్తే తప్ప, ఆ శాఖ లక్ష్యం రూ.3 వేల కోట్ల టార్గెట్ నెరవేరినట్లవుతుంది. చివరి రోజు శనివారం ద్వాదశి మంచిరోజు కావడంతో టార్గెట్ పెద్దకష్టం కాదని ఆబ్కారీశాఖ భావిస్తున్నది. అయితే.. చివరి రోజు ప్రభుత్వ ఖజానాకు ఎంత ఆదాయం వచ్చిందనేది మున్ముందు తెలియనుంది. రేపు ఆదివారం, సోమవారం దీపావళి కావడంతో మంగళవారం పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం కనిపిస్తున్నది. మరోవైపు దరఖాస్తుల సమర్పణకు ఆశావహులు బ్యాంకుల్లో డిమాండ్ డ్రాఫ్ట్ (డీడీ) తీయాల్సి ఉంది. శనివారం బంద్, తర్వాతి రోజు ఆదివారం, ఆ తర్వాతి రోజు దీపావళి కావడంతో రాష్ట్రప్రభుత్వం దరఖాస్తుల సమర్పణకు గడువు పెంచాలనే డిమాండ్ మొదలైంది.

**- గతేడాది కంటే మందకొడిగా**

2023- 25 సంవత్సరాలకు గాను 1.32 లక్షల దరఖాస్తులు రాగా, ఒక్కో దరఖాస్తుకు రూ.2 లక్షల చొప్పున రాష్ట్ర ఖజానాకు రూ.2,645 కోట్ల ఆదాయం వచ్చింది. ఈసారి ఆ సంఖ్య దారుణంగా పడిపోయింది. మద్యం వ్యాపారంపై ఆసక్తి తగ్గడానికి పలు కారణాలు ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. దరఖాస్తు ఫీజు రూ2 లక్షల నుంచి రూ.3 లక్షలు పెంచడం, రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం మందగించడం, ఇతర వ్యాపారాలు ఆశాజనకంగా లేకపోవడం వంటివి ప్రధాన కారణాలుగా అధికారవర్గాలు అభిప్రాయపడుతున్నాయి. దీనికి తోడు, కొందరు వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి పోటీని తగ్గించుకునే ప్రయత్నంలో భాగంగానే దరఖాస్తులు తక్కువగా వేస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

# బీసీ కోటా అమలుకు కట్టుబడి ఉన్నాం

- కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు
- బీసీ జేఏసీ బంద్‌కు సంపూర్ణ మద్దతు
- హనుమకొండలో డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని ర్యాలీ
- వరంగల్‌లో ఎమ్మెల్సీ సారయ్య, వర్ధన్నపేటలో ఎమ్మెల్యే నాగరాజు ప్రదర్శన
- భారీగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు

అక్షరదర్బార్, హనుమకొండ: ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన రాష్ట్ర బంద్ విజయవంతమైంది. కాకతీయ



యూనివర్సిటీలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి పూలమాల వేసి పార్టీ కార్యకర్తలతో కలిసి ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ యూనివర్సిటీ చౌరస్తా నుంచి ములుగు రోడ్డు చౌరస్తా వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ.. `42% బీసీ లకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న రాష్ట్రప్రభుత్వ నిర్ణయం సామాజిక న్యాయానికి, ప్రజాస్వామ్యానికి అద్దంపట్టే నిర్ణయం. ఇది మాటలతో కాదు. మన కృషితో, సంకల్పంతో సుస్పష్టంగా చూపిస్తున్నాం.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సాహసోపేత నిర్ణయానికి పార్లమెంట్ లో మద్దతు ఇవ్వడం బీజేపీ ప్రభుత్వ బాధ్యత. కానీ వారు మౌనం తప్ప మరోది చూపలేదు. ఇది బీసీ వర్గాల పట్ల వారికున్న వ్యూహాత్మక నిర్లక్ష్యం.ఇప్పుడు ఇది కేవలం బీసీ ల సమస్య కాదు. ఇది భారత ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలన్న ప్రతి ఒక్కరి బాధ్యత. అందుకే నేడు నేను బీసీ జేఏసీ పిలుపు మేరకు, ఈ తెలంగాణ బంద్‌లో పాల్గొని సంఘీభావం ప్రకటిస్తున్నాం. ర్యాలీలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈవీ శ్రీనివాస్ రావు, పార్టీ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, పోతుల శ్రీమాన్,విజయశ్రీ రాజాలి, ఆర్టీఏ సభ్యుడు పల్లకొండ సతీష్, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు, బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు. అలాగే వరంగల్ పోచమ్మ మైదాన్ నుంచి రైల్వే స్టేషన్ వరకు కాంగ్రెస్ నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య పాల్గొన్నారు. అలాగే వర్ధన్నపేట పట్టణంలో బీసీ బంద్ లో ఎమ్మెల్యే నాగరాజు పాల్గొన్నారు. 42% బీసీ లకు రిజర్వేషన్లు ఇవ్వాలనే సంకల్పంతో రాష్ట్రప్రభుత్వం ఉందని, కోటా సాధించి తీరుతామని ఎమ్మెల్యే తెలిపారు.



పరకాలలో





నల్లబెల్లిలో





మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



దుగ్గొండిలో..



నర్సంపేటలో..



మల్హర్ మండలంలో..

# 42% ఇవ్వాల్సిందే..

## నినదించిన సబ్బండ వర్గాలు

## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీసీ బంద్ సక్సెస్

## బంద్ లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర, ఇతర నేతలు

## మూతపడిన ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలు

భూపాలపల్లి, అక్షర దర్బార్: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనపై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ బీసీ సంఘాల జేఏసీ శనివారం తెలంగాణ బంద్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు హాజరై, హనుమాన్ ఆలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు సర్వే పూర్తి చేసి, శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం తీసి ఆర్డినెన్స్‌ను గవర్నర్‌కు పంపింది. అయితే భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం కారణంగా ఆర్డినెన్స్ పెండింగులో ఉంచబడిందని విమర్శించారు. బీసీలు ఏకమై కేంద్రంపై ఒత్తిడి చూపాలని, కోర్టులపై నమ్మకం ఉండాలని హితబోధించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, సుంకరి రామ చంద్రయ్య, పి సి సీ సభ్యులు చల్లూరి మధు, వివిధ బీసీ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

### చిట్యాలలో..

అక్షర దర్బార్, చిట్యాల: బీసీలకు 42% రిజర్వేషన్ చట్టబద్ధం చేయించి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బీసీ జేఏసీ పిలుపు మేరకు శనివారం చిట్యాల మండలంలో బంద్ విజయవంతంగా జరిగింది. తిరుమలాపూర్, నవాబుపేట, నైన్‌పాక్, గోపాల పూర్, ఒడితల తదితర గ్రామాలు మరియు మండల కేంద్రంలోని వ్యాపార సంస్థలు, పాఠశాలలు, కాలేజీలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా స్థానిక ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసుల కట్టుబడి చూసుకున్నారు. వివిధ పార్టీల నాయకులు, బీసీ సంఘాల నేతలు మానవహారంగా నిరసనలో పాల్గొన్నారు. ముఖ్య నాయకుల్లో బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కోశాధికారి శీలపాక నాగరాజు, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్ల మల్లయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నేరెళ్ల ఓదెలు, టిఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా నాయకుడు కల్లోజు దిలీప్ కుమార్, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘాల నాయకులు ముగ్గురోజు భగవత్ ఆచారి ఉన్నారు.

### శాయంపేటలో..

అక్షర దర్బార్, శాయంపేట: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిన హక్కును రాష్ట్ర హైకోర్టు స్టే విధించడం నిరసిస్తూ, శనివారం తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు శాయంపేట మండల కేంద్రంలో బంద్ నిర్వహించబడింది. వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వడం వల్ల బంద్ విజయవంతం అయింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల మెంబర్ బాసాని చంద్రప్రకాష్, మాజీ మార్కెట్ చైర్మన్లు పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మారేపల్లి రవీందర్, మాజీ జెడ్పీటిసి చల్ల చక్రపాణి, అబ్బు ప్రకాశ్ రెడ్డి, కొమ్ముల భాస్కర్ దుబాసి, కృష్ణమూర్తి, మారేపల్లి రాజు, రాజేందర్, చిందం రవి, నిమ్మల రమేష్, బండారి పైడి, జిన్నా రాజేందర్, రేణికుంట్ల సదానందం, రవి పాల్ పాల్గొన్నారు.

### మల్హర్ లో..

అక్షర దర్బార్, మల్హర్: బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు మల్హర్ మండలంలో శనివారం చేపట్టిన బంద్ విజయవంతంగా కొనసాగింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పక్కాగా అమలు చేయాల్సిన డిమాండ్‌తో అన్ని రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు బంద్‌లో పాల్గొన్నారు. తాడిచర్ల హనుమాన్ జంక్షన్, కొయ్యూరు ప్రధాన రహదారి పరిధిలో బీసీ జేఏసీ నాయకులు, అఖిలపక్ష పార్టీ నేతల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు ప్రకటించడంతో వాహనాలు మూడు కిలోమీటర్ల మేర నిలిచాయి. అలాగే, స్థానిక వ్యాపార, వాణిజ్య సంస్థలు కూడా స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు ఇచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ బీసీ సంఘాల నాయకులు, రాజకీయ నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### శాయంపేటలో

అక్షర దర్బార్, శాయంపేట: శాయంపేట మండలంలో 42% బీసీ రిజర్వేషన్ల అమలుకు బీసీ జేఏసీ నిర్వహించిన తెలంగాణ బందుకు మద్దతుగా బిజెపి మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తుందని హామీ ఇచ్చినా, అధికారంలోకి వచ్చి మోసపూరిత వాగ్దానాలు చేస్తూ బీసీలను మభ్యపెడుతోంది. బీసీ వ్యతిరేక విధానాలను బిజెపి తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. అధికారంలో వచ్చినప్పటి నుండి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించబడకుండా ఉండటంతో, బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను సరిచేయగల పార్టీ బిజెపి మాత్రమే అని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, సీనియర్ నేతలు బూర ఈశ్వరయ్య, జిల్లా ఓబిసి మోర్చ నాయకులు ఉప్పు రాజు, మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, కురాకుల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

### నర్సంపేటలో బీసీ బంద్ విజయవంతం

నర్సంపేట, అక్షర దర్బార్: బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరియు బీసీ జేఏసీ కో–చైర్మన్ దాసు సురేష్ గారి ఆదేశాల మేరకు శనివారం నర్సంపేటలో బీసీ బంద్ విజయవంతంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న డిమాండ్‌తో బందుకు పిలుపు ఇచ్చి నర్సంపేట డివిజన్‌లో పెద్ద ఎత్తున బంద్ నిర్వహించగా, వివిధ పార్టీలు మరియు బీసీ సంఘాల నాయకులు మద్దతుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డేగల శ్రీనివాస్, యూత్ కన్వీనర్ కడారి రాజు యాదవ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొక్కు అశోక్, మహిళా నాయకురాలు ములుక ఇందిరా, జిల్లా నాయకుడు సిల్వర్ రవీందర్, యూత్ నాయకులు కన్నెబోయిన పెంచాల, యోగేశ్వర్ ముక్కు, సంపత, మానస, కృష్ణవేణి, సరోజన, పూర్ణచందర్, శ్రీనివాస్, శివ గణేష్, వైష్ణవి, సుమ, హరీష్ తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

### పరకాలలో ప్రశాంతం..

అక్షర దర్బార్, పరకాల: తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్ అమలుకై తెలంగాణ బీసీ జాక్ పిలుపుతో బీసీ బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు విశేషంగా మద్దతు తెలిపాయి. పరకాల నియోజకవర్గంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఇంచార్జ్ ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన బంద్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ కొయ్యడ శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ నుండి బండి సారంగపాణి, దుంపెటి నాగరాజు, బీజేపీ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్, బీఎస్పీ పార్టీ అధ్యక్షుడు శనిగరపు రాజు, ఎమ్మార్పీఎస్ అంకిస రాజు, సిపిఐ మహేందర్, తెలుగుదేశం పార్టీ చిదురాల రాములు, బీసీ సంఘాల నాయకులు వరికెల కిషన్ రావు, విద్యార్థి సంఘాల నుంచి బొచ్చు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల మండలంలో



శాయంపేట మండలంలో..

### దుగ్గొండిలో..

అక్షర దర్బార్, దుగ్గొండి : శనివారం నిర్వహించిన బీసీ బంద్ దుగ్గొండి మండలంలో విజయవంతమైంది. గిర్నిబావి సెంటర్‌లో వివిధ రాజకీయ పార్టీలు, బీసీ కుల సంఘాల మద్దతుతో బంద్ జరిగింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బీసీకి న్యాయబద్ధంగా 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వ్యాపార, వాణిజ్య సంస్థలు, పాఠశాలలు, కళాశాలలు బంద్‌లో పాల్గొన్నాయి. కార్యక్రమంలో బీసీ జేఏసీ చైర్మన్ బండారి ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు, వైస్ చైర్మన్ కడారి సురేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి కానుగుల కుమారస్వామి, జిల్లా నాయకులు ద్యాగం శివాజీ, మండల అధ్యక్షులు పొన్నాల మహిపాల్, ఉపాధ్యక్షులు చొప్పరి భాస్కర్, వివిధ పార్టీ నాయకులు చుక్కా రమేష్, సుకినె రాజేశ్వర్ రావు, నేదూరు రాజేందర్, హింగోలి రాజేశ్వర్ రావు, కుసుంబ బాబురావు, బోళ్ల కుమారస్వామి, జక్కుల తిరుపతి, కొత్తకొండ రవివర్మ, కోరె రాజేష్, హింగే సంతోష్, కరట్లపెల్లి అరవింద్ పాల్గొన్నారు.



## దుగ్గొండి లో ఘనంగా పోషణ మాసం వేడుకలు

దుగ్గొండి, తెలంగాణ: దుగ్గొండి మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్లో శుక్రవారం ఘనంగా పోషణ మాసం వేడుకలు నిర్వహించబడ్డాయి. వేడుకలను వరంగల్ జిల్లా సిడిపిఓ మధురిమ మరియు దుగ్గొండి అంగన్వాడీ సూపర్వైజర్ జయరాణి ఆధ్వర్యంలో జరిపారు. ఈ సందర్భంగా, గర్భిణీలకు శ్రీమంతం వేడుకలు, చిన్నారులకు అన్నప్రాసన మరియు అక్షరాభ్యాసం వంటి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. సిడిపిఓ మధురిమ మాట్లాడుతూ, పౌష్టికాహారమే ఆరోగ్యవంతమైన సమాజం కోసం కీలకం అని పేర్కొన్నారు. చిన్నారుల ఆరోగ్యానికి ప్రభుత్వం అందించే పౌష్టికాహారం సద్వినియోగం అయ్యేలా చూడాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి లెక్కల అరుంధతి, సూపర్వైజర్ జయరాణి, మెడికల్ అధికారి, అంగన్వాడీ టీచర్లు  పాల్గొన్నారు.

## తాడిచెర్ల హెచ్ పీ బంకులో ఘరానా మోసం

అక్షర దర్బార్, మల్హర్: తాడిచెర్ల మండల కేంద్రంలోని హెచ్‌పి పెట్రోల్ బంకులో వినియోగదారు లింగంపల్లి నర్సింగ రావు ఘరాన మోసానికి గురయ్యాడు. శనివారం ఉదయం రూ. 640 చెల్లించి తన ద్విచక్ర వాహనానికి పెట్రోలు కొట్టించుకున్నాడు. కానీ, రీడింగ్ తప్పుగా



చూపడమే కాకుండా రూ.780 రూపాయల పెట్రోల్ కొట్టినట్లు రీడింగ్ నమోదైంది. దీంతో ఖంగుతిన్న వినియోగదారుడు బంక్ సిబ్బందితో వాగ్వివాదానికి దిగాడు. ఆ సమయంలో బంక్ యజమాని ఫోన్ చేసి పొరపాటు జరిగిందని, డబ్బు తిరిగి చెల్లిస్తామని హామీ ఇచ్చారు. గత వారం రోజుల్లో కూడా అదే వినియోగదారు తక్కువ డీజిల్ కొట్టించుకుని మోసపోయినట్లు గుర్తించగా, ఈసారి అప్రమత్తత వల్లే మోసం బయటపడ్డట్లు చెప్పారు. ఈ విషయం పై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు కేసును పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తితో కలెక్టర్, ఎస్పీ భేటీ

భూపాలపల్లి, అక్షర దర్బార్: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ సి. హెచ్. రమేష్ బాబు మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ గౌరవ



నీయులతో శనివారం జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ, ఎస్.పి. కిరణ్ కారే భేటీ అయ్యారు. భేటీలో అండర్ ట్రయల్ ప్రిసెనర్లు మరియు ఇతర న్యాయ, పరిపాలన, రక్షణ సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి కలెక్టర్, ఎస్.పి.లకు న్యాయ, పరిపాలన మరియు రక్షణ సంబంధిత పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ ఏ. నాగరాజ్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి. అఖిల, అడిషనల్ ఎస్.పి. నరేష్ కుమార్, సి.ఐ. నరేష్ కుమార్, స్పెషల్ పి. పి. ఎన్. విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## “కపాస్ కిసాన్ యాప్” ద్వారానే పత్తి విక్రయించాలి

అక్షర దర్బార్, శాయంపేట: ఇకపై పత్తి రైతులు తమ పత్తిని “కపాస్ కిసాన్ యాప్” ద్వారానే విక్రయించాల్సి ఉంటుందని మండల వ్యవసాయ అధికారి గంగా జమున తెలిపారు. రైతులు తమ పంట వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేయించుకోవాలని, మొబైల్ నంబర్ సక్రియంగా ఉందో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు. కొత్తగట్టు, సింగారం, మైలారం గ్రామాల రైతుల జాబితాలను పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించారని, అవసరమైతే సవరణలు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ రాకేష్, అన్వేష్తో పాటు రైతులు సోమయ్య, నర్సయ్య, శంకరయ్య పాల్గొన్నారు.



04 శనివారం 18.10.2025 www.aksharadarbar.com
అక్షర దర్బార్ Voice of the people

# టపాసుల షాపులను పర్యవేక్షించిన ఎస్పీ

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: టపాసులు దుకాణదారులు తెలంగాణ ఎక్స్ప్లోజింగ్ యాక్ట్ రూల్స్ ప్రకారంగా  సరైన లైసెన్స్ పొందడం తప్పనిసరి అని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ఖరే స్పష్టం చేశారు. శనివారం భూపాలపల్లి జిల్లాలోని టపాసులుగా దుకాణ విక్రయదారుల షాపులను పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ లైసెన్స్ లైసెన్స్ లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. టపాసుల షాపులు జనం రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలు, ట్రాఫిక్ బిజీ ఏరియా, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల పక్కలో, పెట్రోల్ బంకుల సమీపంలో ఏర్పాటుచేయకూడదు. సురక్షిత, అనుమతించబడిన ప్రాంతాల్లోనే షాపులు ఏర్పాటు చేయాలి. తహసిల్దార్, ఫైర్ సర్వీస్, పోలీస్ శాఖ సూచించిన ప్రదేశాల్లో మాత్రమే లైసెన్స్ ఉన్న వ్యాపారులు షాపులు



నిర్వహించాలని ఎస్పీ గారు పేర్కొన్నారు. లైసెన్స్ గడువు ముగిసిన వారు రీన్యువల్ తీసుకుని ఆ తర్వాతే విక్రయాలు కొనసాగించాలని సూచించారు. భద్రతా ప్రమాణాలు పాటించకుండా టపాసులు విక్రయించినట్లు నిరూపితమైన సందర్భాల్లో కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## కేసముద్రం,ఇనుగుర్తి పీఎస్ లలో ఎస్పీ రాంనాథ్ కేకన్ తనిఖీ

అక్షర దర్బార్, కేసముద్రం : మహబూబాబాద్ జిల్లా కేసముద్రం సర్కిల్, కేసముద్రం పోలీస్ స్టేషన్ అలాగే ఇనుగుర్తి పోలీస్ స్టేషన్లను శనివారం నాడు ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్ సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బంది విధుల నిర్వహణ, రికార్డుల నిర్వహణ, భౌతిక వసతుల వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. విధుల్లో నిజాయితీ, క్రమశిక్షణ, ప్రజల పట్ల మర్యాదతో వ్యవహరించాలని సూచించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు.ప్రజలను కలిసి పోలీస్ సేవల పట్ల వారి అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. పోలీస్ శాఖ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ, చట్టవ్యవస్థను కాపాడడంలో ఎల్లప్పుడూ



కట్టుబడి ఉందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, కేసముద్రం సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, కేసముద్రం ఎస్ఐ క్రాంతికిరణ్, ఇనుగుర్తు ఎస్.ఐ కరుణాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే పెద్ది పరామర్శ..

అక్షర దర్బార్ నల్లబెల్లి  నల్లబెల్లి మండలం కొండాయిలు పల్లి గ్రామానికి చెందిన గోనె సంజీవరెడ్డి, గొనె వీరారెడ్డి ల తండ్రి గోనె రాజయ్య ఇటీవల మృతి చెందారు.. శనివారంఆయన రాజయ్య చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ మరియు ముఖ్య నాయకులు  తదితరులు పాల్గొన్నారు



## రైతులు పంట, ఫోన్ నెంబర్ వివరాలు సరిచూసుకోవాలి

పరకాల, అక్షర దర్బార్: వెల్లంపల్లి గ్రామంలో శనివారం రైతులకు కిసాన్ కపాస్ యాప్ మరియు స్లాట్ బుకింగ్ గురించి అవగాహన కల్పించారు.  కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ, వానాకాలపు పంటలకు సంబంధించి సర్వే నెంబర్ వారీగా నమోదు చేయబడిన పంటల వివరాలు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అందుబాటులో ఉంచబడినట్లు తెలిపారు. రైతులు తమ పంటల వివరాలు, ఫోన్ నంబర్లు సక్రమంగా ఉన్నాయా అని పరిశీలించి సరిచేయాలని ఆదేశించారు. అన్నీ సక్రమంగా ఉంటేనే CCI పత్తి కొనుగోలు కేంద్రాల్లో పత్తి కొనుగోలు జరుగుతుందని చెప్పారు. అందువల్ల, రైతులు సంబంధిత ఏఈఓల వద్ద తమ పంట పొలాలను నమోదు చేసుకోవాలని గుర్తుచేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అహ్మద్ రజా, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా సీఈఓను సన్మానించిన నడికూడ ఎంపీడీఓ

అక్షర దర్బార్, పరకాల: హనుమకొండ జిల్లా సీఈ ఓ విద్యాలత డిప్యూటీ కమిషనర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా శనివారం రోజు ఆత్మీయ వీడ్కోలు పలికి శాలువాతో  ఘనంగా సన్మానించిన నడికూడ ఎంపీడీఓ రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ సరోజన,కార్యాలయ సహాయకులు గోవిందు నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బంద్ సంపూర్ణం

- ఉమ్మడి జిల్లాలో బీసీ సంఘాల జేఏసీ బంద్ విజయవంతం
- అధికార పార్టీ కాంగ్రెస్ సహా బీఆర్ఎస్, బీజేపీ, వామపక్షాల మద్దతు
- స్తంభించిన రవాణా వ్యవస్థ.. ప్రయాణికుల ఇక్కట్లు

అక్షరదర్బార్, వరంగల్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం వాటా సాధన కోసం శనివారం బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు చేపట్టిన బంద్ ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా విజయవంతమైంది. బంద్‌కు అధికార పార్టీ కాంగ్రెస్ సహా బీఆర్ఎస్, బీజేపీ, వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు సంపూర్ణ మద్దతునిచ్చాయి. ఆర్టీసీ బస్ డిపోల ఎదుట, రోడ్లపై బైఠాయించి బస్సులు నడపకుండా ఆయా పార్టీ నాయకులు అడ్డుకున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలంటూ నినాదాలు చేశారు. పలు ప్రైవేటు బస్సులను అడ్డుకున్నారు. ఈక్రమంలో పోలీసులు వారిని వారించేందుకు ప్రయత్నించారు. మరోవైపు బంద్ నేపథ్యంలో ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు.








# ఫర్ డే 5 లక్షలు

- ఇసుక క్వారీల్లో అవినీతి బాగోతం
- లోడింగ్ ఛార్జీల పేరుతో అక్రమ వసూళ్లు
- ఒక్కో లారీకి రూ. 3500 గుంజుతున్న కాంట్రాక్టర్లు
- వసూళ్లలో అందరికి సమాన భాగస్వామ్యం
- ఓవర్ లోడ్, నంబర్ ప్లేట్ లేని లారీల పట్టివేత
- పత్తా లేని టీజీఎండీసీ అధికారులు

అక్షరదర్బార్, కాటారం: గోదావరి సాక్షిగా ఇసుక క్వారీల్లో అక్రమ వసూళ్ల బాగోతం రాజ్యమేలుతున్నది. ప్రభుత్వ నిబంధనలు బేఖాతారు చేస్తూ ఇసుకాసురులు ఇష్టారాజ్యంగా చలాయిస్తున్నారు. ఓవైపు రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యం మూలానా అది ఆచరణకు నోచుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో ఇదే అందివచ్చిన అవకాశంగా భావించుకున్న ఇసుక కాంట్రాక్టర్లు ఇసుకలో అందినకాడికి దోచేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల పరిధిలో నడుస్తున్న పూసుకుపల్లి, బెగ్లూర్, మహాదేవపూర్ ఇసుక క్వారీల్లో అక్రమ వసూళ్ల పర్వం యథేచ్ఛగా సాగుతున్నట్లుగా సమాచారం. ఆయా ఇసుక క్వారీల్లో లోడింగ్ ఛార్జీల తో పాటు అదనపు బకెట్ల దందాకు కాంట్రాక్టర్లు తెరలేపి అక్రమంగా వసూళ్లు చేస్తున్నట్లుగా విశ్వసనీయ వర్గాల సమాచారం.

## - రోజు 5 లక్షల అక్రమ వసూళ్లు

మహాదేవపూర్ మండలంలో కొనసాగుతున్న ఇసుక క్వారీల కాంట్రాక్టర్లు ఆ క్వారీల్లో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ రోజుకు లక్షల్లో వెనకేసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. వర్షాకాలం లో ఇసుక లభించకపోగా ప్రస్తుతం ఇసుకకు మార్కెట్ లో డిమాండ్ పెరిగిన విషయం విధితమే. దీంతో ఇసుక డిమాండ్‌ని పసిగట్టిన సదరు కాంట్రాక్టర్లు నా క్వారీ నా ఇష్టం అంటూ సొంత రూల్స్ నిర్దేశించుకుని అక్రమంగా వసూళ్లు చేస్తున్నట్లుగా సమాచారం. ఈ క్రమంలోనే ఒక్కో లారీకి లోడింగ్ ఛార్జీల పేరుతో రూ. 3500 బలవంతపు వసూళ్ళు చేస్తూ అక్రమంగా సంపాదిస్తున్నట్లుగా తెలిసింది. ఈ లెక్క ప్రకారం ఓ క్వారీకి సుమారు 150 లారీల చొప్పున వేసుకున్న మొత్తంగా సుమారు 5 లక్షల పైనే రాబడుతున్నట్లుగా ప్రచారం జరుగుతుంది.

## పత్తా లేని సంబంధిత అధికారులు

లోడింగ్ ఛార్జీల పేరుతో అక్రమంగా వసూళ్లు చేస్తున్న వ్యవహారంపై పట్టించుకోవాల్సిన సంబంధిత అధికారులు మామూలుగా తీసుకుంటున్నట్లుగా టాక్ నడుస్తుంది. కాగా వసూళ్ల తతంగం అధికారులకు తెలిసే జరుగుతుందని కావాలనే వారు మిన్నకుంటున్నట్లుగా ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఈ వసూళ్ల కార్యానికి క్వారీల్లో పనిచేసే సిబ్బంది నుండి మొదలుకుని ఉన్నత స్థాయి అధికారులను సైతం భాగస్వాములుగా చేర్చుకుని షేర్లుగా పంచుతున్నట్లుగా చర్చలు వినిపిస్తున్నాయి. దీనిపై గతంలో మాదిరిగా ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణ చేపడితేనే అక్రమ వసూళ్లకు ఫుల్ స్టాప్ పడుతుందని ప్రాంత ప్రజలు అభిప్రాయపడుతున్నారు. కాగా శుక్రవారం మహదేవపూర్ మండలకేంద్రంలో ఓవర్ లోడ్ తో పాటు ఫేక్ నంబర్ ప్లేట్స్ అమర్చి వెళ్తున్న ఇసుక లారీలను పోలీసులు పట్టుకున్నట్లుగా సమాచారం. కాకపోతే ఇప్పటి వరకు వాటిపై కేసులు నమోదు చేయకుండానే పంపించడం గమనార్హం.



# ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు పాటించాలి

- నగర మేయర్ గుండు సుధారాణి
- ఫైర్ సేఫ్టీ నిబంధనలపై సమావేశం

అక్షరదర్బార్, వరంగల్: నగరంలో బాణసంచా విక్రయదారులు ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు పాటించాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బాణసంచా దుకాణదారులు పాటించాల్సిన విధి విధానాలు, ఫైర్ సేఫ్టీ తదితర అంశాలపై శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించడానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దీపావళి పండుగను నగర ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని, ప్రధానంగా బాణసంచా కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పండగ సందర్భంగా బాణసంచా దుకాణదారులకు అనుమతులు మంజూరు క్రమంలో సూచించిన జాగ్రత్తలు తూచా తప్పకుండా పాటిస్తూ విక్రయాలు జరిపేలా చూడాలని మేయర్ అధికారులకు సూచించారు. ప్రతి టపాసుల దుకాణం వద్ద అగ్నిమాపక పరికరాలు, సురక్షిత ప్రాంతాలు, ఎమర్జెన్సీ ఎగ్జిట్ మార్గాలు ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ డీఎఫ్ ఓ శంకర్ లింగం, సీఎంహెచ్ ఓ డా రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్ లు రవీందర్, ప్రసన్నరాణి, ఎంహెచ్ ఓ డా రాజేష్ పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

## - జిల్లా కలెక్టర్ సత్యశారద

అక్షరదర్బార్, వరంగల్: ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో శనివారం వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు, డిప్యూటీ డీఎంహెచ్వోలతో జిల్లాలో వైద్య సేవల అందుబాటు, ప్రజారోగ్య పథకాల అమలు, ఆరోగ్య సదుపాయాల ప్రగతిపై ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔషధాల లభ్యత, వైద్యుల హాజరు, పరీక్షా పరికరాల వినియోగం, తల్లి–శిశు సంరక్షణ వంటి అంశాలపై నిరంతర మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఎన్‌సీడీ సర్వే నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. మాతా శిశు ఆరోగ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలని, ఏఎన్సీ రిజిస్ట్రేషన్ మూడు చెకప్ లు తేదీల వారిగా చేయాలని, అనవసరమైన సిజేరియన్ ఆపరేషన్ చేయకుండా గర్భిణీలకు వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు డాక్టర్లు విధిగా సాధారణమైన ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలని, దీనికనుగుణంగా సంక్షేమ శాఖ సిబ్బందితో సమన్వయ పరుచుకోవాలని కోరారు. ఆసంక్రమిత వ్యాధుల వివరాలు ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో, ఆరోగ్య కేంద్రాల్లో, ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రాల్లోని సిబ్బంది తప్పనిసరిగా ఆన్లైన్ చేయాలని సూచించారు. ఆన్లైన్ చేయని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.



టీబి భారత్ ముక్తి మూర్చ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అర్హత కలిగిన వారందరినీ స్క్రీనింగ్ చేసి వారికి పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలు అందించాలని తెలిపారు. జిల్లాలో టీబి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి తగిన పోషక ఆహారము తీసుకోవడానికి అవగాహన కల్పించాలని అన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయసు కలిగిన బాలబాలికలందరికి వారి షెడ్యూల్ ప్రకారం ఇమ్యునైజేషన్ 100% ఇప్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు మలేరియా ఫైలేరియా డెంగ్యూ చికెన్ గునియా మెదడువాపు మొదలగు వ్యాధులను గుర్తించి తగిన చికిత్సలు అందించాలని, వ్యాధిగ్రస్తుల చుట్టుపక్కల వారిని స్క్రీనింగ్ చేసి వ్యాధి ప్రబలకుండా చూడాలని సూచించారు.
వైద్యాధికారులు విధిగా సమయపాలన పాటించి సిబ్బందిని ప్రోత్సహించి తగిన ఫలితాలు రాబట్టాలని కోరారు. ప్రోగ్రాం అధికారులు లక్ష్యాలను సాధించాలని అన్నారు. జిల్లాలో ఆరోగ్య కార్యక్రమాలు ప్రారంభించే ముందు ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు కలెక్టర్ ఆదేశాలను తప్పక పాటిస్తామని, సిబ్బంది సమయపాలన పాటించి తగిన ఫలితాలు సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డీఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవీందర్, డాక్టర్ ఆచార్య, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ మోహన్ సింగ్, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.

వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

## ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!

## మీ నమ్మకమే మా బలం!


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915